క్లుప్తంగా

దిశ రద్దుతో మహిళల రక్షణ గాలికి

ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు డీబీ లోక్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు డీబీ లోక్

అమలాపురం టౌన్: ప్రభుత్వం దిశ చట్టాన్ని రద్దు చేసి మహిళల భద్రత గాలికి వదిలేసిందని ఆర్పీఐ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డీబీ లోక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం రద్దుతో కూటమి ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న వ్యతిరేక భావం వ్యక్తం అవుతోందన్నారు. స్థానిక అరిగెల పాలెంలో శనివారం జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో లోక్ మాట్లాడుతూ రద్దు వెనుక ప్రభుత్వం కుట్ర దాగి ఉందని అన్నారు. మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్న క్రమంలో ఈ చట్టాన్ని ఇంకా కట్టుదిట్టం చేయాల్సింది పోయి రద్దు చేయడంపై మహిళలకు ఏం చెప్పదలుచుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఈ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఆర్‌పీఐ నాయకులు డి.శ్యామలరావు, ఈవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): కాతేరు గామన్ బ్రిడ్జి అండర్ బైపాస్ రోడ్డు కొంతమూరు వైపు వెళ్లే దారిలో శనివారం నాలుగు విద్యుత్ స్తంభాల మధ్య ఉన్న ఇనుపరాడ్‌కు గుర్తు తెలియని వ్యక్తి చొక్కాతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని వద్ద ఉన్న ఆధార్ కార్డులోని వివరాల మేరకు అస్సాం రాష్ట్రం కచర్ లేకిపూర్‌కు చెందిన అహ్మద్‌ఖాన్‌గా గుర్తించారు. సుమారు 28 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడని, అతని మృతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచినట్టు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.అప్పారావు తెలిపారు. అతని ఆచూకీ తెలిసినవారు 94407 96532 ఫోన్ నంబరుకు తెలియజేయాలన్నారు.

నవోదయానికి అడుగేద్దాం!

- ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం
- దాఖలుకు రెండు రోజులే గడువు
- గతేడాది వచ్చిన దరఖాస్తులు 9,279
- ఈ ఏడాదిలో ఇప్పటికి వచ్చినవి 7,770
- నవంబరు 28వ తేదీన ప్రవేశ పరీక్ష

జవహర్ నవోదయ విద్యాలయ సమితి

రాయవరం: విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు జవహర్ నవోదయ విద్యాలయ సమితిలో ప్రస్తుత విద్యాసంవత్సరం 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు మరో రెండు రోజులే గడువు. ఈ నెల 10తో గడువు ముగియనున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా పెద్దాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. కాగా శనివారం నాటికి 7,770 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గత ఏడాది 9,279 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది అంతకు పదిశాతం ఎక్కువ దరఖాస్తులు వస్తాయని అధికారులు భావించారు. కానీ దానికి ఇప్పటి వరకు 1,509 దరఖాస్తులు తక్కువ వచ్చాయి. పెద్దాపురం నవోదయ విద్యాలయాల్లో మొత్తం 80 సీట్లు ఉన్నాయి. కాగా ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది ఐదో తరగతి విద్యార్థులు సుమారు 60 వేల మంది ఉన్నారు.

పరీక్షా విధానమిదీ

ఈ ఏడాది నవంబరు 28న ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్దేశిత కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. ఇంగ్లిషు, తెలుగు మాధ్యమాల్లో నిర్వహించే ప్రవేశ పరీక్షలో 80 ప్రశ్నలు ఉంటాయి. ఆబ్జెక్టివ్ విధానంలో 100 మార్కులకు పరీక్షకు, రెండు గంటల సమయాన్ని కేటాయిస్తారు. మెంటల్ ఎబిలిటీపై 40 ప్రశ్నలు, 50 మార్కులకు, గణితం (అర్థమెటిక్), భాషపై ఒక్కొక్క విభాగానికి 20 ప్రశ్నలు వంతున 40 ప్రశ్నలు 50 మార్కులకు ఉంటాయి. దివ్యాంగులకు 40 నిమిషాల అదనపు సమయాన్ని కేటాయిస్తారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మొదటి రెండేళ్ల తెలుగు/ఇంగ్లీషు భాషల్లో బోధిస్తారు.

పోటీ విధానం అలవడుతుంది

జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సంపాదించడాన్ని ప్రతిష్టగా భావిస్తారు. ఇందుకోసం పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాల్సి ఉంది. సీటు రాకపోయినప్పటికీ నిరాశ చెందకుండా, ఇతర పోటీ పరీక్షలకు హాజరవడం అలవడుతుందని అధికారులు చెబుతున్నారు.

గత ఏడాదితో పోలిస్తే దరఖాస్తులు ఇలా..

జిల్లా	2026-27	2027-28
కోనసీమ	2,233	2,272
తూర్పుగోదావరి	2,521	1,745
కాకినాడ	4,215	3,753

రేపటితో ముగుస్తున్న గడువు



జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలి. ఆ మేరకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.
– ఎస్.శరత్‌చంద్ర కీర్తి, ప్రిన్సిపాల్, జవహర్ నవోదయ విద్యాలయ, పెద్దాపురం

దరఖాస్తుల పెంపునకు కృషి చేయాలి

జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో గ్రామీణ విద్యార్థులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా ఎంఈఓలు చర్యలు తీసుకోవాలి. విద్యార్థులతో ఈ పరీక్షలు రాయించడం వల్ల వారిలో పోటీ పరీక్షలను ఎదుర్కొగలిగే ఆత్మ విశ్వాసం ఏర్పడుతుంది.
– జి.నాగమణి, ఆర్‌జేడీ, పాఠశాల విద్యాశాఖ, కాకినాడ

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	20,000 – 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 – 12,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	26,500
గటగట (వెయ్యి)	23,500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	25,500
గటగట (వెయ్యి)	22,500
నీటికాయ	
పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	19,000 – 20,000
కొత్త (పచ్చి)కాయ (వెయ్యి)	19,000 – 20,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	5,000
కిలో	350

ఈ అవస్థలు ఇంకెన్నాళ్లు స్వామీ?

ఎండలో క్యూలో వేచి ఉన్న భక్తులు

తాత్కాలిక ఇరుకు షెడ్డులో భోజనాలు వడ్డించుకుంటున్న భక్తులు

- వకుళ మాత భవనం కోసం భక్తుల ఎదురుచూపు
- దాతల విరాళాలు రూ.12 కోట్లకు చేరినా సాగని పనులు
- నత్తనడకన వాడపల్లిలో అభివృద్ధి పనులు

ఆత్రేయపురం: పిల్లా పాపలతో కూర్చుని అన్న ప్రసాదాన్ని సంతుష్టిగా తినే భాగ్యం ఎప్పుడు స్వామీ అని భక్తులు వాడపల్లి వేంకటేశ్వరుని ప్రశ్నిస్తున్నారు. ప్రతి శనివారం ఇతర రాష్ట్రాలు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే లక్షకు పైగా వచ్చే భక్తులలో అన్న ప్రసాదం స్వీకరించే భక్తులు 30 నుంచి 40 వేల మంది ఉంటారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆలయ అభివృద్ధి పనులను పరుగులు పెట్టించారు. సుమారు రూ.16 కోట్లతో చేపట్టిన పనుల్లో భాగంగా ప్రాకార మండపాన్ని పూర్తి చేయగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుమతితో రూ.2.8 కోట్లతో కోనేటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అలాగే రూ.6.25 కోట్లతో వకుళమాత అన్నదాన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. తదనంతర కాలంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఆ పనులన్నింటికీ బ్రేకులు పడ్డాయి. ఈ పనులపై నిత్యం ఆలయ నిర్వాహకులు, అధికారులు సమీక్షిస్తూనే ఉన్నప్పటికీ పనులు ఎక్కడివక్కడే అన్నట్టున్నాయి.

విరాళాలు విరివిగా వస్తున్నా..

అన్నదాన భవనానికి భక్తులు భారీగా విరాళాలు ఇస్తుండడంతో ఆ నిధులు సుమారు రూ.12 కోట్లకు చేరుకున్నాయి. అయినప్పటికీ పనుల్లో పురోగతి లేదు. దీంతో పిల్లా పాపలతో వచ్చిన భక్తులు అన్న ప్రసాదం తినడానికి నానా అవస్థలు పడుతున్నారు. క్యూలైన్లలో కంచాలు తీసుకుని, అన్నం, కూరలు, సాంబారు వడ్డించుకుని తిందామనుకుంటే, సమీపంలో తాగు నీరు లేక తిరిగి వడ్డించుకోలేక వారి బ్యాగులు మోయలేక కూర్చోలేక నుంచో లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకోని కమిటీ సభ్యులు..

ఆలయ కమిటీ సభ్యులు శనివారం భక్తుల దర్శనాలకు సంబంధించిన వ్యవహారాలు తప్ప, అక్కడి భక్తుల ఇబ్బందులు పట్టించుకోవడంలేదు. అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నా ఉత్తుత్తి పర్యటనలు.. దేవదాయ శాఖ మంత్రి నుంచి, కమిషనర్ వరకు పనులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా పరిస్థితిలో మార్పు రావడంలేదు. తద్వారా అన్నదాతల ఆశయానికి ఇక్కడ తూట్లు పొడుస్తున్నారు. సౌకర్యవంతంగా అన్న ప్రసాదం తినేలా భవనాన్ని త్వరగా నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.

శ్రీవారి భక్తులకు ఆర్టీసీ శుభవార్త!

- పొలసానిపల్లి ఫ్లై ఓవర్ అండర్‌పాస్ రోడ్డు మీదుగా ఆర్టీసీ సర్వీసులు
- విజయవాడ–రాజమహేంద్రవరం మార్గంలోని సర్వీసులకు కొత్త ఫేర్ స్టేజ్
- ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులకూ వర్తింపు

ద్వారకా తిరుమల: ద్వారకా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. విజయవాడ–రాజమహేంద్రవరం, ఆపై ప్రాంతాలకు నడిచే దూరప్రాంత ఆర్టీసీ బస్సులన్నీ ఇకపై ద్వారకాతిరుమల 'ఎక్స్' రోడ్డు (పొలసానిపల్లి ఫ్లై ఓవర్ అండర్‌పాస్ సర్వీస్ రోడ్డు) మీదుగా నడపాలని ఏపీఎస్ ఆర్టీసీ కమిషనర్ ఈ నెల 6న ఉత్తర్వులు జారీ చేశారు. 'ఎక్స్' రోడ్డు (పొలసానిపల్లి) పేరుతో కొత్త స్టేజ్‌ను ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఆ గ్రామం మీదుగా వెళ్లే అన్ని సర్వీసులకు ఈ స్టేజ్‌ను వర్తింపజేయాలని, ఇప్పటికే ఉన్న స్టేజీల ఆధారంగా రూట్ పొడవు, స్టేజ్ దూరాన్ని నిర్ణయించాలని సూచించారు. దీని వల్ల మొత్తం రూట్ పొడవులో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు.

భక్తులకు మరింత సౌకర్యం..

పొలసానిపల్లి ఫ్లై ఓవర్ అండర్‌పాస్ సర్వీస్ రోడ్డుపై ఇరువైపులా బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజయవాడ–రాజమహేంద్రవరం, ఆపై ప్రాంతాలకు నడిచే ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసులను సైతం ఈ మార్గంలోకి మళ్లించాలని స్పష్టం చేశారు. ద్వారకాతిరుమల ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అమలు కాని గత ఆదేశాలు..

ద్వారకాతిరుమల 'ఎక్స్' రోడ్డు వద్ద ఫేర్ స్టేజ్ ఏర్పాటు చేసి, అన్ని దూరప్రాంత సర్వీసులను సర్వీస్ రోడ్డు మీదుగా నడపాలని 2023 నవంబర్, 2024 ఆగస్టు, 2025 జూలైలోనూ ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇప్పటి వరకు అమలు నివేదిక అందలేదని తాజా ఉత్తర్వుల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు ఈ నెల 3న సమర్పించిన వినతిని పరిగణనలోకి తీసుకుని మరోసారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

14లోగా నివేదిక..

ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి, ఈ నెల 14వ తేదీలోగా అమలు నివేదికను సమర్పించాలని జోన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, జిల్లా ప్రజా రవాణా అధికారులు (డీపీటీఓ)ను ఆదేశించారు. అన్ని సర్వీసులు ద్వారకాతిరుమల 'ఎక్స్' రోడ్డు వద్ద ఎన్‌హెచ్–16 సర్వీస్ రోడ్డుపైగా నడిచేలా పర్యవేక్షించాలని ఏలూరు డీపీటీఓకు ప్రత్యేకంగా సూచించారు. ఈ ఉత్తర్వుల జారీకి కృషి చేసిన ఆర్టీసీ ఎండీ ఎన్.బాలసుబ్రహ్మణ్యంకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ద్వారకా తిరుమల ఆలయం ఏరియల్ వ్యూ

స్వామివారి తొలి హారతి స్వీకరిస్తున్న భక్తులు

మాడవీధుల్లో మార్మోగిన మాధవనామం

- వాడపల్లి వేంకటేశుని దర్శించిన భక్తులు
- లక్ష మందికి మించి రాక
- ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిటీ సభ్యులు


స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరుని దర్శనానికి శనివారం భారీ సంఖ్యలో భక్తులు వచ్చారు. వారి గోవింద నామస్మరణతో మాడవీధులు మార్మోగాయి. భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి ఏడేడు జన్మల పుణ్యఫలంగా భావించారు. స్వామివారిని సుమారు 80 వేల నుంచి లక్షకు పైగా భక్తులు దర్శించారని, భారీగా ఆదాయం కూడా సమకూరిందని ఆలయ ఈవో, దేవదాయ శాఖ ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. తెల్లవారుజాము నుంచే రావడం మొదలుపెట్టిన భక్తులు గౌతమీ గోదావరిలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కాలి నడకన సైతం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భారీ సంఖ్యలో వచ్చిన వాహనాలతో ఆలయ కారు పార్కింగ్, కొత్త వంతెన, లొల్ల లాకుల వద్ద తరచూ ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడ్డాయి. సుప్రభాత సేవ, తొలి హారతి, నిరాజనం, ఐశ్వర్య లక్ష్మీ హోమం, బాల భోగం వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి ఉచిత అన్న, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తుల వసతుల కల్పనకు, ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణకు ఆలయ ఈవో, దేవదాయ శాఖ ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, వేద పండితులు, సేవా కార్యకర్తలు కృషి చేశారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వాడపల్లి సుందర శేషావతారం స్వామి వారి పూజలు, సేవలు, కైంకర్యాలను పర్యవేక్షించారు.

పుస్తెలతాడు అపహరణ

పిఠాపురం రూరల్: వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడును ఓ యువకుడు తెంచుకుని పరారైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిత్రాడకు చెందిన అడబాల కమల (65) శనివారం మధ్యాహ్నం 3 గంటల వేళ పట్టణంలోని పల్లపు వీధిలోని రామాలయం మీదుగా వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఓ యువకుడు ఆమె మెడలోని పుస్తెల తాడును తెంచుకుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై లోకేష్ కేసు దర్యాప్తు చేపట్టారు.

పశువుల లారీ సీజ్

కిర్లంపూడి: అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై జి.సతీష్ తెలిపారు. దీనిపై ఆయనను వివరణ కోరగా శుక్రవారం అర్ధరాత్రి కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీల్లో ఒడిశా నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీలో 20 ఆవులు, 20 లేగదూడలను అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించారు. లారీ డ్రైవర్‌ను మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, లారీని సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. పశువులను రాజమహేంద్రవరంలోని గోశాలకు అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్.వి.ఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వి.ఐ.పి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 98312 00669.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా/లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్ తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో" "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదీలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వుధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచి పేరు: రాజమండ్రి (083500)

ఈ-వేలం తేది మరియు సమయం: 02-09-2026, ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 02.09.2026 మ. 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి & శ్రీ కంద్రుకూరి వేణుగోపాల్ రెడ్డి, చిరునామా: హెచ్. నెం.78-01-03/43, ఫ్లాట్ నెం. 321, వైనతేయ-2, శ్యామల నగర్, రాజమండ్రి-533101 & మరియు డి.నెం. 6-16-6, ఫ్లాట్ నెం. 403, ధార్వాడ అపార్ట్‌మెంట్, టి నగర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533101. (అకౌంట్ నెం. 083500NC00421886).
డిమాండ్ నోటీసు తేది: 03-05-2025, స్వాధీన నోటీసు తేది: 06-12-2025, స్వాధీన స్వభావం: లాంఛనాత్మకంగా స్వాధీనం.
బకాయి మొత్తం: తేది. 30.06.2026 నాటికి రూ. 13,65,909.14 + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు డిమాండ్ నోటీసు తేది తర్వాత చెల్లించిన మొత్తం ఉంటే దానిని మినహాయించి.

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు/ యజమాని పేరు (ఆస్తి(ల) తనఖాదారులు):
హౌసింగ్ లోన్: 083500NC00421886 కొరకు సెక్యూరిటీ, శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి & శ్రీ కంద్రుకూరి వేణుగోపాల్ రెడ్డి గారి ద్వారా పొందబడినది. ఆస్తి శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి గారి పేరున సైడ్ డాక్యుమెంట్ నెం. 1959/2019, రాజమండ్రి, ధార్వాడ వారి వీధి, టి.నగర్, ఇన్నీస్‌పేట, ఎన్నికల వార్డు నెం. 20, బ్లాక్ నెం. 6, వార్డు నెం. 3, టి.ఎస్.నెం.193, అసెస్‌మెంట్ నెం. 1064026171, డి.నెం.6-16-6/26 లో గల ధార్వాడ అపార్ట్‌మెంట్‌లో 1230 చదరపు గజాల దక్షిణం వైపున గల మొత్తం ఏరియా 932 (885 + 47) చదరపు గజాల విస్తీర్ణంలో నుండి 26.6 చదరపు గజాల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా భూమి మరియు నాల్గవ అంతస్తులో 720 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియా, బాల్కనీలు మరియు పార్కింగ్‌తో కలిపి) గల నివాస ఫ్లాట్ నెం.403 కి హద్దులు: తూర్పు: లిఫ్ట్ & ఫ్లాట్ నెం.402, పడమర: ఫ్లాట్ నెం.404, దక్షిణం: ఖాళీ స్థలం, ఉత్తరం: కామన్ కారిడార్.

రిజర్వుధర: రూ.22.05 లక్షలు, ధరావత్తు: రూ.2.21 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం: రూ.0.10 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు: బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు.

నియమాలు మరియు నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. 1) ఆస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో" "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" విక్రయించబడతాయి. 2) అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూల్ లోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కానీ సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. 3) అమ్మకం ఈ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేదీ. 02.09.2026 న ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in. వెబ్‌సైట్ లు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) R/W 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 27-07-2026, ప్రదేశము: విశాఖపట్నం — అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ ఓపెన్ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్, పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, MCA ఆంధ్రా యూనివర్సిటీ అన్ని పరీక్షలు మా కాకతీయ విద్యా సంస్థలు, కాకినాడ దగ్గరలోని గొల్లప్రోలులో జరుగును. 100% పాస్‌గైడెన్స్. మాఆఫీసులు : కాకినాడ, రాజమండ్రి, రావులపాలెం. ఫోన్ : 98495 82043, 99494 82757 [V- 3006]

Real Estate

PLOT FOR SALE

■ OWNER SALE - 761 Sq. Yards West Facing Residential Plot at Hukumpeta, Rajahmundry. Near Railway Station & D-Mart. Clear Title. Genuine Buyers Only. Contact : 9493276269 [WB-18035]

■ పెద్దాపురం సుధా కాలనీ, ఓల్డ్ వల్లభ ఎస్టేట్ నందు 245 గజాలు E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ : 9398103231, 8977536464. [C-1319440]

TO-LET

■ వ్యాపారస్తులకు సువర్ణ అవకాశం ! తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రధాన ప్రదేశాలలో, మీ రిటైల్ వ్యాపారాన్ని ఎక్కువ మంది కస్టమర్లు సంచరించే ప్రముఖ పెట్రోల్ బంకు ప్రాంగణాలలో వెంటనే వ్యాపారం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న షాపులు, స్థలాలు (బేకరీ/ కేఫ్/టీపాయింట్ స్నాక్స్, స్వీట్స్‌షాపు/ ఆటోమోబైల్ యాక్సరీస్/మొబైల్ & కిరాణా షాప్స్) మొ॥గు రిటైల్ వ్యాపారాలకు అనుకూలం. అద్దెకు ఇవ్వబడును. ✆ : 94403 26382 [R-1289056]

TO-LET

■ మీకు కావలసిన ఎలివేషన్ మార్బి బ్యాంక్స్‌నకు, టి.వి షోరూమ్స్, ఫర్నిచర్ షోరూమ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలకు, ఫైనాన్స్ కంపెనీలకు, స్కూల్స్‌నకు ఉపయోగపడు గ్రౌండ్, 1st ఫ్లోర్, 2nd ఫ్లోర్, 3rd ఫ్లోర్, 4th ఫ్లోర్, 5 అంతస్తుల బిల్డింగ్ 3600x4= 13,600 Sft, మొత్తంగా కానీ, విడివిడిగా కానీ అద్దెకు కలదు. రాజమండ్రి క్వారీ మార్కెట్ వద్ద, డి మార్ట్ మరియు ఇండియా పెట్రోల్ బంక్ ఎదురుగా 5 అంతస్తుల బిల్డింగ్ అద్దెకు కలదు. వివరాలకు – వజ్రపు కోటేశ్వరరావు, అడ్వకేట్ – ✆ : 98481 88059 [R-8303]

Services

BUSINESS OFFER

■ Running Business for Sale fully Furnished Shop at SARPAVARAM JN Fancy, Imitation & Gift Items Call : 9000834727 [SCA26013744]

Wanted

■ సామర్లకోటలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. కాంట్రాక్టర్ : MSN మూర్తి ✆ : 9948132527, 9515132527 [SCA-26013729]

■ అకౌంటెంట్ (TALLY) వచ్చినవారు ITI (ఎలక్ట్రికల్) వారు పనిచేయుటకు వెంటనే కావలెను. Cell :96521 75749 [R-8046]

■ శ్రీకాకుళంలో ఫుడ్ సెంటర్‌ను పూర్తి బాధ్యతతో నడుపుటకు (సామాన్లు కొనుట + వంట + సేల్) భార్య, భర్త లేదా ఇద్దరు స్త్రీలు కావలెను. జీతం + బోనస్ & ఉచిత భోజన వసతి. సెల్: 9100302263 [S-771243]

■ మహేంద్ర ట్రాక్టర్స్ డీలర్‌గా నరేశ్య రాజా ఆటోమోబైల్స్ వారికి దేవరపల్లి, చింతలపూడి, గోపాలపురం, తాళ్ళపూడి బ్రాంచ్‌లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం॥ప్ర: 85208 12216 [P-784]

■ కాకినాడలోని ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రదించండి ✆ 63025 11035 [B-803407]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K-20K. Ph: 9640400073, 9160900024. [SCA26013732]

WANTED DISTRIBUTORS

■ మీ ఏరియాలో మా SFC Fried Chicken బ్రాండ్ ఫ్రాంచైజ్స్ కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. సెల్ : 9848857879, 7337522485 [NA-1304344]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ — నాలుగు లైన్లకు రూ.: 400/- అదనపు లైనుకు రూ.: 90/- GST 5% Extra

రీజనల్ సెంటర్లు:
రాజమండ్రి : 99516 02906, 90101 20345
రాజానగరం : 97057 54205, అనపర్తి, మండపేట : 99516 02941
రామచంద్రపురం : 99516 02936
కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం : 98499 62678
తుని, జగ్గంపేట : 90109 67896, అమలాపురం : 97053 47414
రాజోలు, పి.గన్నవరం : 97053 46456

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Scanned with OKEN Scanner